క్లుప్తంగా

ఎరువుల దుకాణం తనిఖీ



పెడన: పట్టణంలో కోరమండల్ ఎరువుల దుకాణాన్ని మచిలీపట్నం ఏడీఏ ఎస్.రమాదేవి పెడన ఏవో జెన్నీతో కలిసి మంగళవారం తనిఖీ చేశారు. ఎరువులు, విత్తనాల స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. ప్రస్తుతం ఉన్న నిల్వలకు, స్టాక్ రిజిస్టర్‌లో నమోదు చేసిన వివరాలకు లెక్కలు సరిపోయింది లేనిది పరిశీలించారు. విత్తనాలు, ఎరువులు ఏఏ కంపెనీల నుంచి తీసుకువచ్చింది, వాటి నాణ్యతా ప్రమాణాలు ఎలా నమోదు చేసి ఉందో పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఎరువుల, విత్తనాల ధరలు నేమ్ బోర్డు కూడా పెట్టడంతో పాటు రైతులకు రసీదులు ఇస్తోంది లేనిది అడిగి తెలుసుకున్నారు. విత్తనాలను కొనుగోలు చేసిన రైతులకు తప్పనిసరిగా రసీదులు ఇవ్వాలన్నారు.

నేటి నుంచి వాహన సామర్థ్య ధ్రువపత్రాల జారీ

చిలకలపూడి(మచిలీపట్నం): రవాణాశాఖ ఆధ్వర్యంలో వాహనాల సామర్థ్యం ధ్రువపత్రాలను ఏటీఎస్ కేంద్రం ద్వారా బుధవారం నుంచి జారీ చేస్తారని జిల్లా రవాణాధికారి పి.మురళీధర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గూడూరు మండలం మల్లవోలులో ఏర్పాటు చేసిన ఆటోమెటిడ్ టెస్టింగ్ మిషన్ (ఏటీఎస్) కేంద్రం ద్వారా వాహన సామర్థ్యానికి సంబంధించిన స్లాట్‌లు నమోదవుతాయని పేర్కొన్నారు. జిల్లాలోని లారీ ఓనర్ల యూనియన్ సభ్యులు వాహన యజమానులు గమనించాలని ఆయన కోరారు.

విజిలెన్స్ అధికారుల దాడులు

300 బస్తాల పీడీఎస్ బియ్యం స్వాధీనం



చిలకలపూడి(మచిలీపట్నం): నగరంలోని చింతగుంటపాలెం లక్ష్మీవెంకటేశ్వర రైస్‌మిల్లులో మంగళవారం సాయంత్రం విజిలెన్స్ అధికారులు దాడులు చేశారు. విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్పీ మహేష్ ఆదేశాల మేరకు విజిలెన్స్ అధికారులు రైస్‌మిల్లు తాళాలు పగలగొట్టి తనిఖీలు చేయగా 300 పీడీఎస్ బియ్యం బస్తాలు స్వాధీనం చేసుకున్నారు. వెంటనే అధికారులు.. నిర్వాహకులపై 6ఏ కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు.

నేడు సుబ్రహ్మణ్యేశ్వరుడి హుండీ కానుకల లెక్కింపు

మోపిదేవి: శ్రీవల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవస్థానంలో భక్తులు హుండీ ద్వారా సమర్పించిన కానుకల లెక్కింపు ఈ నెల 9వ తేదీ బుధవారం ఉదయం దేవస్థాన ప్రాంగణంలో లెక్కించనున్నట్లు ఆలయ డీసీ దాసరి శ్రీరామ వరప్రసాదరావు తెలిపారు. కానుకల హుండీ లెక్కింపులో పాల్గొనే భక్తులు డ్రెస్‌కోడ్‌లో పాల్గొనవచ్చని పేర్కొన్నారు.

అడ్వాన్స్ పోస్టల్ టెక్నాలజీ 2.0 ప్రారంభం



మచిలీపట్నంటౌన్: బందరు హెడ్ పోస్ట్ ఆఫీస్‌లో అడ్వాన్స్ పోస్టల్ టెక్నాలజీ 2.0లో పైలెట్ ప్రాజెక్ట్‌ని ఇన్‌చార్జ్ పోస్టల్ సూపరింటెండ్ సురేష్ మంగళవారం లాంఛనంగా ప్రారంభించారు. సురేష్ మాట్లాడుతూ స్థానిక పోస్టల్ ప్రధాన కార్యాలయంలో గతంలో హారిజెంటల్ బెస్ట్ సాఫ్ట్వేర్‌తో కార్యకలాపాలు జరిగేవని మంగళవారం నుంచి ఏపీటీ 2.0 అడ్వాన్స్ టెక్నాలజీ సేవలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. దీంతో ప్రజలకు వేగంగా పారదర్శకమైన సేవలు అందుతాయన్నారు. ఈ సందర్భంగా హెడ్‌పోస్టాఫీస్ ఆవరణలో మొక్కలను నాటారు. కార్యక్రమంలో పోస్టల్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడులు

పెడన: వ్యవసాయశాఖ అధికారుల సలహాలు, సూచనలతో యాజమాన్య పద్ధతులతో పంటలు వేసి అధిక దిగుబడులు సాధించడానికి రైతులు అడుగులు వేయాలని మచిలీపట్నం ఏడీఏ ఎస్.రమాదేవి అన్నారు. పెడన వ్యవసాయశాఖ ఎంవో ఎస్.జెన్నీతో కలిసి ఆమె మంగళవారం బల్లిపర్రు, పెడన అర్బన్ ఆర్ఎస్‌కేలలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా రైతులతో సమావేశం అయ్యారు. అనంతరం ఆయా ప్రాంతాల్లోని పంట పొలాలను పరిశీలించి రైతులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఆమె మాట్లాడుతూ పంట పొలాల సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. పంట వేసిన మొదలు పంట నూర్పులు చేసేంతవరకు ఎప్పటికప్పుడు స్థానిక వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు తీసుకోవాలని తెలిపారు. రైతులు సేంద్రియ ఎరువులపై దృష్టి సారించాలని సూచించారు.

రైతుబాంధవుడు వైఎస్సార్

- అవనిగడ్డ, మచిలీపట్నం, పెడన నియోజకవర్గాలో ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు
- పలుచోట్ల సేవా కార్యక్రమాలు



అవనిగడ్డలో రైతులకు పట్టువస్త్రాలు అందజేస్తున్న సింహాద్రి రమేష్‌బాబు

అవనిగడ్డ: రైతు బాంధవుడు డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని నేతలు కొనియాడారు. వైఎస్సార్ జయంతి వేడుకలను మంగళవారం అవనిగడ్డ, మచిలీపట్నం, పెడన నియోజకవర్గాల్లో ఘనంగా నిర్వహించారు. అవనిగడ్డలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే సింహాద్రి వైఎస్సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కోసి పార్టీ నాయకులు, అభిమానులకు పంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాగుకు వందేళ్లు భరోసా ఇచ్చేలా డెల్టా ఆధునీకరణ పనులు చేపట్టిన రైతు బాంధవుడు వైఎస్సార్ అన్నారు. పార్టీ కార్యాలయం నుంచి స్థానిక వంతెన సెంటర్ వరకూ ర్యాలీగా వెళ్లి అక్కడ వైఎస్సార్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే సింహాద్రి పూలమాల వేసి నివాళులర్పించారు. వైఎస్సార్ జయంతిని రైతు దినోత్సవంగా జరుపుకుంటున్న నేపథ్యంలో కొంతమంది రైతులకు సింహాద్రి, యువనేత సింహాద్రి వికాస్ పట్టువస్త్రాలు అందించారు. అనంతరం ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ తుంగల సుమతీదేవి, సర్పంచ్ గౌరుముచ్చు ఉమ, జెడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు రేపల్లె శ్రీనివాసరావు, పార్టీ పంచాయతీరాజ్ అధ్యక్షుడు సింహాద్రి వెంకటేశ్వరరావు, యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి గాజుల జయగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

నాగాయలంకలో..

నాగాయలంక: స్థానిక సాయిబాబా మందిరం సెంటర్‌లో తొలుత మండల పార్టీ అధ్యక్షుడు భోగాది వెంకట శేషగిరిరావు, ఎంపీటీసీ సభ్యుడు మోకా నాగప్రసాద్‌లు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల పార్టీ గౌరవాధ్యక్షుడు రేపల్లె రామ్మోహన్‌రావు, కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మద్ది వెంకట నారాయణ(చిన్నారి), డీసీ మాజీచైర్మన్ బీసాబత్తుని ప్రసాద్, ముమ్మారెడ్డి వెంకట సాంబశివరావు (చంటి), బండ్రెడ్డి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

చల్లపల్లిలో..

చల్లపల్లి: చల్లపల్లిలో వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్ సీపీ నేత సింహాద్రి వికాస్‌బాబు, స్థానిక నేతలు కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు శీరం వెంకటసత్యనారాయణ(నాని), నేతలు మోపిదేవి ద్వారకానాథ్, మత్తి రాంబాబు, వెనిగళ్ల తారక జగదీష్, జుజ్జువరపు భాగ్యారావు, పాగోలు ఫణి, అర్షద్, కొమ్మ డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

మోపిదేవి: మోపిదేవి ప్రధాన సెంటర్‌లో పార్టీ జెండాను ఆవిష్కరించిన సింహాద్రి వికాస్‌బాబు కేక్ కట్ చేశారు. మండల పార్టీ అధ్యక్షులు గరికిపాటి వెంకటేశ్వరావు ఆధ్వర్యాన జరిగిన కార్యక్రమంలో చోడాబత్తిన పూర్ణచంద్రరావు, రాజులపాటి నాగేశ్వరావు, మోర్ల శ్రీనివాసరావు, రెడ్రౌతు వెంకట రమణ, బండారు సూరిబాబు, ఆర్టీఐ నియోజకవర్గ అధ్యక్షులు తలుపుల సుధాకర్, చింతా శ్రీనివాసరావు, ముత్యాల గోపాలకృష్ణ, జన్యావుల రామ మోహనరావు తదితరులు పాల్గొన్నారు

కృత్తివెన్నులో..

కృత్తివెన్ను: వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ జల్లా భూపతిరాజు ఆధ్వర్యాన మండల స్థాయిలో మాట్లాం గ్రామంలో వైఎస్ జయంతి వేడుకలు జరిపారు. కార్యక్రమంలో ఎంపీపీ గరుడప్రసాద్, జెడ్పీటీసీ రత్నకుమారి, ఆర్టీసీ కృష్ణా రీజనల్ మాజీ చైర్మన్ మహేష్, ఏఎంసీ మాజీ చైర్మన్ గంగాధర్, వెంకట్రాజు తదితరులు పాల్గొన్నారు.

మచిలీపట్నంలో..

మచిలీపట్నంటౌన్: వైఎస్సార్ జయంతిని మచిలీపట్నం నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కేక్‌లు కట్ చేశారు. నగరంలోని నాగపోతరావుసెంటర్‌లో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి 36వ డివిజన్ కార్పొరేటర్ మాచవరపు రాంప్రసాద్, అర్బన్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ జవ్వాది రాంబాబు, మహిళా విభాగం నాయకురాలు పైడిపాముల వరలక్ష్మి, ట్రేడ్ యూనియన్ నాయకులు ఎగ్గోని గాంధీ, చింతపట్ల నాని, రామకృష్ణ తదితరులు నివాళులు అర్పించారు. ఓగీసుపేటలోని వైఎస్సార్ విగ్రహానికి కార్పొరేటర్ కొలుసు విజయగంగ, మాజీ కౌన్సిలర్ కొలుసు హరిబాబు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బైపాస్ రోడ్డులోని వైఎస్సార్ విగ్రహానికి 49వ డివిజన్ కార్పొరేటర్ పల్లి శేఖర్ తదితర నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఒకటో డివిజన్‌లోని వైఎస్సార్ పార్కులో వైఎస్సార్ విగ్రహానికి, ఆనందపేటలోని వైఎస్ విగ్రహానికి కార్పొరేటర్ జోగి చిరంజీవి పూలమాలలు వేశారు.

బంటుమిల్లిలలో..

బంటుమిల్లి: స్థానిక సచివాలయం వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి నేతలు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం పీహెచ్‌సీలో రోగులకు పళ్లు, మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో ఎంపీపీ వి. చినబాబు, వైఎస్ ఎంపీపీ చిన్నారి బాబు, మండల పార్టీ అధ్యక్షుడు నాగేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి పి.శివ, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు టి.శ్రీనివాసరావు, క్రిస్టియన్ సెల్ జిల్లా అధ్యక్షుడు మహంతి, ఎంపీటీసీలు ఎం. కమాల్‌బాషా, ఏఎంసీ మాజి వైస్ చైర్మన్ పి. బాబూరావు తదితరులు పాల్గొన్నారు. స్థానిక జయపురం సెంటర్లో వైఎస్ విగ్రహానికి నేతలు పూలమాలలు వేశారు.

కోనేరుసెంటర్: బందరు మండలంలో వైఎస్సార్ సీపీ శ్రేణులు వైఎస్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పలుచోట్ల నేతలు వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలుచోట్ల కేక్ కోశారు. పళ్లు, మిఠాయిలు పంచారు. నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కొడాలి(ఘంటసాల): ఘంటసాల మండలంలోని కొడాలి, శ్రీకాకుళం, తెలుగురావుపాలెం సెంటర్లలో జయంతి వేడుకలు నిర్వహించారు. కొడాలి, శ్రీకాకుళం సెంటర్లలోని వైఎస్సార్ విగ్రహాలకు జెడ్పీటీసీ తుమ్మల మురళీకృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు వేమూరి వెంకట్రావు, సచివాలయాల మండల కన్వీనర్ వేమూరి ప్రవీణ్, వైస్ ఎంపీపీ కుంపటి నాగేంద్రబాబు, చిట్టూర్పు, తెలుగురావుపాలెం సర్పంచులు గూడపాటి వెంకటేశ్వరరావు, రాచూరి ప్రసాద్ బాబు తదితరులు నివాళులర్పించి పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమాల్లోనేతలు తాతినేని కృష్ణారావు, వేమూరి రత్నశేఖర్, ఉప సర్పంచ్ గణపనేని వెంకటేశ్వరరావు, కొండేటి సురేష్, సనకా శ్రీనివాసరావు, రావూరి వాసు తదితరులు పాల్గొన్నారు.



నాగాయలంకలో మహానేతకు నివాళులు అర్పిస్తున్న నేతలు



గూడూరు ప్రధాన కూడలిలో నివాళులర్పిస్తున్న నేతలు

గూడూరు: వైఎస్సార్ సీపీ గూడూరు మండల అధ్యక్షుడు సమ్మెట జయవర్ధన్ ఆధ్వర్యాన గూడూరులో జరిగిన కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని మహానేతకు ఘనంగా నివాళులర్పించారు. వైఎస్సార్ ప్రతిమకు ఎంపీపీ సంగా మధుసూదనరావు, జెడ్పీటీసీ సభ్యుడు వేముల సురేష్ రంగబాబు పార్టీ నాయకులతో కలసి పూల మాలలు వేశారు. అనంతరం భారీ కేక్ కోసి మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నేతల కుటుంబరావు, పార్టీ జిల్లా కార్యదర్శి పిండి వెంకన్న, మండల పార్టీ ఉపాధ్యక్షుడు సాయన శ్రీహరి, బత్తిన నరసింహస్వామి, ప్రధాన కార్యదర్శి ఊకంటి వెంకట రెడ్డి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదల సంక్షేమానికి శాశ్వత పథకాలు



పెడన వైఎస్సార్ సీపీ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న ఉప్పాల రాము, నేతలు

పెడన: నిరుపేదల సంక్షేమానికి వైఎస్సార్ తన పాలనలో శాశ్వత పథకాలు అమలుచేశారని వైఎస్సార్ సీపీ పెడన సమన్వయకర్త ఉప్పాల రాము చెప్పారు. పెడనలోని పార్టీ కార్యాలయంలో నేతలు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి రాము వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. కేక్ కట్‌చేసి అందరికీ పంచారు. అనంతరం పెడనలో భారీ ర్యాలీ నిర్వహించారు. పలుచోట్ల వైఎస్ విగ్రహాలకు పూలమాలలు వేశారు. కార్యక్రమంలో ఎంపీపీ రాజులపాటి వాణి, మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండీ ఖాజా, కటకం ప్రసాద్, గరికిపాటి వెంకటరామానాయుడు, దావుబైరవలింగం, రాజులపాటి అచ్చుతరావు, కర్నా శ్రీనివాసరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ భండారు ఆనందప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నిన్ను మరువలేం రాజన్న..



కోడూరు ప్రధాన సెంటర్‌లో..

కోడూరు: కోడూరు, చుట్టు పక్కల గ్రామాల్లో వైఎస్సార్ సీపీ శ్రేణులు పెద్దఎత్తున వైఎస్ జయంతి వేడుకలు జరిపారు. స్థానిక ప్రధాన సెంటర్‌లో మహానేత చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. లింగారెడ్డిపాలెం, మెరకగౌడపాలెం, వడ్డెరకాలనీ, వంతెన సెంటర్, రామకృష్ణాపురం, ఊటగుండం గ్రామాల్లోని రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలకు ఆయా గ్రామ పార్టీ శ్రేణులు నివాళులర్పించారు. జెడ్పీటీసీ యాదవరెడ్డి వెంకట సత్యనారాయణ, ఎంపీపీ కొండవీటి వెంకటకుమారి, పార్టీ మండల కన్వీనర్ పరిశె మాధవరావు, జిల్లా రైతు విభాగం కార్యదర్శి కొండవీటి వీరవెంకటనారాయణరావు, జిల్లా ఎస్సీసెల్ కన్వీనర్ వెన్నా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



చల్లపల్లిలో కేక్ కట్ చేస్తున్న నేతలు



మోపిదేవి ప్రధాన సెంటర్‌లో..



కృత్తివెన్ను మండలం మాట్లాంలో..

నిరంతర మోసగాడు చంద్రబాబు



సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు పేర్ని నాని



సమావేశానికి హాజరైన నాయకులు, కార్యకర్తలు

- మచిలీపట్నంలో బాబు ష్యూరిటీ – మోసం గ్యారంటీ సమావేశంలో పేర్ని నాని
- వైఎస్సార్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు

మచిలీపట్నంటౌన్: హామీల విషయంలో నిరంతర మోసగాడు సీఎం చంద్రబాబు అని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ కృష్ణా జిల్లా అధ్యక్షుడు పేర్ని వెంకట్రామయ్య(నాని) విమర్శించారు. వైఎస్సార్ సీపీ మచిలీపట్నం పార్లమెంట్ పరిశీలకుడు జేటీ గురునాథం పర్యవేక్షణలో మంగళవారం ఎంఆర్ కల్యాణ మండపంలో ఆ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ పేర్ని కృష్ణమూర్తి(కిట్టు) అధ్యక్షతన 'బాబు ష్యూరిటీ– మోసం గ్యారంటీ' కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథి పేర్ని నాని మాట్లాడుతూ చంద్రబాబు కుయుక్తులను వైఎస్సార్ సీపీ నేతలు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం చేసి ప్రజలకు వివరించాలని ఆయన పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్యే కైలే అనీల్‌కుమార్ మాట్లాడుతూ మంత్రి కొల్లు రవీంద్రతో పాటు పామర్రు, గుడివాడ, గన్నవరం ఎమ్మెల్యేలు ఇసుకదందా చేస్తూ ప్రతి రోజూ లక్షలాది రూపాయలను దండుకుంటున్నారన్నారు.

ప్రజలకు అవగాహన కల్పించేందుకు సిద్ధం కండి

'బాబు ష్యూరిటీ–మోసం గ్యారంటీ' పేరుతో రూపొందించిన క్యూ ఆర్ కోడ్‌ను నాయకులు ఆవిష్కరించారు. చంద్రబాబు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు, ఇంటింటికీ ఎంత లబ్ధి చేకూరుతుందోనని టీడీపీ పంపిణీ చేసిన బాండ్లను పేర్ని కిట్టు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కార్యకర్తలకు వివరించారు. టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చి తర్వాత ఇబ్బంది పడ్డ నాయకులు, కార్యకర్తలకు తామెప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. వైఎస్సార్ జయంతి సందర్భంగా వేదికపై ఏర్పాటు చేసిన ఆయన విగ్రహానికి పేర్ని నాని, కిట్టు, మాజీ ఎమ్మెల్యే కైలే అనీల్‌కుమార్, జెడ్పీ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక, గురునాథం, మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ, మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ సలార్‌దాదా, రాష్ట్ర క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ జక్కుల ఆనందబాబు(జానీ), వైఎస్సార్ సీపీ జిల్లా కోశాధికారి బందెల థామస్‌నోబుల్, ఆ పార్టీ పెడన, పెనమలూరు నియోజకవర్గాల కన్వీనర్‌లు ఉప్పాల రాము, దేవభక్తుని చక్రవర్తి, మాజీ మేయర్ మోకా వెంకటేశ్వరమ్మ, డెప్యూటీ మేయర్‌లు శీలం భారతి, మాడపాటి విజయలక్ష్మి తదితర నేతలు నివాళులు అర్పించారు. అనంతరం కేక్‌లను జెడ్పీ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక, కిట్టు కట్ చేసి నాయకులు, కార్యకర్తలకు పంచారు. సమావేశంలో పార్టీ నగర అధ్యక్షుడు మేకల సుబ్బన్న, నగర ఉపాధ్యక్షులు గూడవల్లి నాగరాజు, షేక్ మహ్మద్‌సాహెబ్, కొలుసు హరిబాబు, తిరుమలశెట్టి ప్రసాద్, మండల అధ్యక్షులు జన్ను రాఘవరావు, మట్టా మోహననాంచారయ్య, మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మన్‌లు షేక్ అచ్చేబా, గాడెల్లి డేవిడ్‌శామ్యూల్, మాజీ డెప్యూటీ మేయర్‌లు తంటిపూడి కవిత, లంకా సూరిబాబు, పలు విభాగాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలో చేరిన టీడీపీ సర్పంచ్ సుశీలమణి



పేర్ని నాని సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరిన సర్పంచ్ సుశీలమణి

మచిలీపట్నంటౌన్: కూటమి పాలకులు పెడుతున్న ఇబ్బందులు తట్టుకోలేక మచిలీపట్నం మండలం బొర్రపోతుపాలెం గ్రామ టీడీపీ సర్పంచ్ గట్టి సుశీలమణి మంగళవారం వైఎస్సార్ సీపీలో చేరారు. స్థానిక ఎమ్మార్ ఫంక్షన్ హాల్లో జరిగిన బాబు ష్యూరిటీ– మోసం గ్యారంటీ సమావేశంలో వైఎస్సార్ సీపీ మచిలీపట్నం పార్లమెంట్ పరిశీలకుడు జెట్టి గురునాథం ఆమెకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మాజీ మంత్రి పేర్ని నాని, మాజీ ఎమ్మెల్యే కైలే అనీల్‌కుమార్, జెడ్పీ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక, పార్టీ నియోజకవర్గ కన్వీనర్ పేర్ని కిట్టుల సమక్షంలో ఆమె తన అనుయాయులతో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాను టీడీపీ సర్పంచ్‌నైనా నాడు మంత్రిగా ఉన్న పేర్ని నాని గ్రామాభివృద్ధికి పార్టీలకు అతీతంగా కృషి చేశారన్నారు.

గ్రామ సచివాలయం ప్రారంభం

పెడన: కాకర్లమూడి గ్రామంలో మంగళవారం పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ గ్రామ సచివాలయాన్ని ప్రారంభించారు. అనంతరం రైతులకు మొక్కలను అందజేసి సచివాలయం ఆవరణలో మొక్కలను నాటి పర్యావరణ పరిరక్షణకు మొక్కలు ఎంతో ఉపకరిస్తాయన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో అరుణకుమారి, పీఆర్ ఏఈ ధర్మయ్య, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో వజీద్‌అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మచిలీపట్నంటౌన్: నగరంలో విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా ఈ నెల 9వ తేదీ బుధవారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఈఈ ఎ గోవిందరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ రోజు ఉదయం 8 నుంచి 10 గంటల వరకు గొడుగుపేట, చల్లరా స్టాసెంటర్, చమ్మనగిరిపేట, ఇనుగుదురుపేట, జైహింద్ హైస్కూల్, జెండా సెంటర్, కబేళా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా అంతరాయం కలుగుతుందని పేర్కొన్నారు.

ఆరుగురు జూదరుల అరెస్ట్

పెడన: మడక గ్రామ సమీపంలో పేకాడుతున్న వారిపై స్పెషల్ పార్టీ పోలీసులు మంగళవారం రాత్రి దాడి చేశారు. దాడుల్లో ఆరుగురు వ్యక్తులను అరెస్ట్ చేసి వారి నుంచి రూ. 64వేలను స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు.

మూడేళ్ల కాలపరిమితి నిబంధన తొలగించాలి

వీఓఏల సంఘం ప్రతినిధులు



జెడ్పీ కార్యాలయంలో మంత్రి రవీంద్రకు వినతి పత్రం అందిస్తున్న వీఓఏల సంఘం నేతలు

ఘంటసాల: వీఓఏల మూడేళ్ల కాలపరిమితి నిబంధనను తక్షణమే రద్దు చేయడంతో పాటు ఏపీ వెలుగు పథకంలో పని చేస్తున్న వీఓఏల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏపీ వెలుగు వీఓఏ (యానిమేటర్స్) ఉద్యోగుల సంఘం కృష్ణాజిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొల్లూరి నాని ఆధ్వర్యంలో వీఓఏలు మచిలీపట్నం జెడీంప కార్యాలయంలో మంత్రి కొల్లు రవీంద్ర, కలెక్టర్ డీకే బాలాజీలకు మంగళవారం వినతిపత్రాలు అందించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షురాలు నాని మాట్లాడుతూ మూడేళ్ల కాలపరిమితి నిబంధనను తక్షణమే తొలగించాలన్నారు. సుమారు 28 ఏళ్లగా గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేద మహిళలను ఆర్థికంగా, సామాజికంగా చైతన్యవంతులను చేయడంతో పాటు డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసి ఆర్థికంగా బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో 27,637 మంది వీఓఏలు పని చేస్తుండగా జిల్లాలో 2 వేలకు పైగా వీఓఏలు పని చేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు గడపవద్దకే చేరవేయడంలో కీలక ప్రాత పోషిస్తున్న వీఓఏలకు మూడేళ్ల కాలపరిమితి సర్క్యులర్‌తో ఉద్యోగ భద్రత లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.వీరి డిమాండ్లపై మంత్రి రవీంద్రకు, జిల్లా కలెక్టర్ బాలాజీలకు వినతిపత్రాలు అందించినట్లు తెలిపారు. వీటిపై వారు మాట్లాడుతూ ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకెళ్లామని హామీ ఇచ్చారు. మంత్రి, కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చిన వారిలో వీఓఏల సంఘం జిల్లా కార్యదర్శి సాయి నాగలక్ష్మి, నాగమణి, పద్మ, సరళ తదితరులు ఉన్నారు.

నిబద్ధత, సమయ స్ఫూర్తి అవసరం



స్పెషల్‌పార్టీ టీంలకు దిశ నిర్దేశం చేస్తున్న ఎస్పీ గంగాధరరావు

కోనేరుసెంటర్: జిల్లాలో పనిచేస్తున్న స్పెషల్‌పార్టీ టీంలు నిబద్ధతతో పాటు సమయస్ఫూర్తిని కలిగి ఉండాలని ఎస్పీ గంగాధరరావు పేర్కొన్నారు. జిల్లాలోని స్పెషల్ పార్టీ సిబ్బందితో మంగళవారం ఆయన ఎస్పీ కార్యాలయ ప్రాంగణంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, సమాచార సేకరణలో కీలక పాత్ర పోషించేది స్పెషల్‌పార్టీ టీంలేనన్నారు. విధి నిర్వహణలో ప్రజలతో మర్యాదపూర్వకంగా, సహనంతో వ్యవహరించాలని స్పష్టమైన సూచనలు చేశారు. బందోబస్తు సమయంలో అనుమానాస్పద వ్యక్తులు తారసపడితే ఎప్పటికప్పుడు పై అధికారులకు ఆ సమాచారాన్ని తెలియజేస్తూ ముందస్తు చర్యలు తీసుకోవడంలో కీలక పాత్ర పోషించాలని తెలిపారు. వృత్తి, వ్యక్తిగత క్రమశిక్షణను పాటిస్తూ పోలీస్‌శాఖ ప్రతిష్ట పెంపొందించడానికి విధులు నిర్వర్తించాలని సూచించారు.

సమ్మెను జయప్రదం చేయాలని ర్యాలీ



మచిలీపట్నంలో బైక్ ర్యాలీ చేస్తున్న సంఘ నేతలు

మచిలీపట్నంటౌన్: కార్మికులకు ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేయాలని, ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలని యూనియన్ బ్యాంకు ఉద్యోగుల సంఘ జోనల్ నాయకులు జి. దుర్గారావు డిమాండ్ చేశారు. ఈ నెల 9వ తేదీన నిర్వహించనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ కార్మిక సంఘాలు, ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం కోనేరు సెంటర్ నుంచి లక్ష్మీ టాకీస్ సెంటర్, జవ్వారుపేట, రాజుపేట సెంటర్ మీదుగా కోనేరు సెంటర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సీఐటీయూ, ఏఐటీయూసీ, బ్యాంక్ ఎంప్లాయీస్, అంగన్‌వాడీ, ఆశ, కృష్ణ యూనివర్సిటీ, కాంట్రాక్ట్ బిల్డింగ్ కార్మికులు, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు. వ్యతిరేక లేబర్ కోడ్ లు రద్దు చేయాలని, ఇప్పటి వరకు కార్మికులకు కొన్ని హక్కులు కలిప్తూ ఎంతో కొంత రక్షణగా ఉన్న 29 కార్మిక చట్టాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రద్దుచేసి పెట్టుబడిదారులకు మేలు చేసేలా వ్యవహరిస్తోందన్నారు. నేతలు వెంకట్రామయ్య, ఓఎల్ రావు, కిషోర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.